RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 135 గురువారం, మార్చి 13 2025 , పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



- ☛రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- ☛రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
- ☛తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- ☛గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- ☛ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- ☛తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం

## అభివృద్ధి, ప్రగతివైపు
# తెలంగాణ అడుగులు



/హైదరాబాద్,మార్చి12: అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని,

వివరాలు 2లో

## ప్రభుత్వ విద్యారంగం
# తీరు అధ్వాన్నం

- ● ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- ● విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- ● లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- ● గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- ● అధికారంలోరి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ● ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్



/హైదరాబాద్,మార్చి12: తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు

వివరాలు 2లో

# డిలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్షం: భట్టి



/హైదరాబాద్,మార్చి12: నియోజకవర్గాల పునర్విభజనపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.. రాజకీయ పార్టీలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలనుకుంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు. 'జనాభా ప్రాతిపదికన జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణకు ప్రమాదం. జరగబోయే నష్టం గురించి అన్ని పార్టీలను ఆహ్వానించి చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీలు హాజరుకావాలి. ప్రతి పార్టీని ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం. త్వరలోనే భేటీకి సంబంధించిన తేదీ, వేదిక ప్రకటిస్తాం' అని లేఖలో పేర్కొన్నారు.

# తెలంగాణలో మండే కాలం

☛ఎండల తీవ్రత పెరుగుతోంది ☛వాతావరణశాఖ హెచ్చరిక




shutterstock.com · 2180966313

/హైదరాబాద్,మార్చి12: మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా,

# అసెంబ్లీకి గులాబీ దళపతి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**కుట్రలు ఆయన చానా చూసిండు. ఆయన ఓర్పు, నేర్పుకు సలాం కొట్టాల్సిందే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకు కేసీఆర్ అసెంబ్లీ కి వస్తుంటే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో గుబులు పుడుతుంది.కాంగ్రెస్ పాలనలో మళ్ళీ పాత గతే వచ్చింది. తెలంగాణ,రైతులకు, నీళ్లు లేవు, కరెంటు లేదు, పెట్టుబడి సాయం లేదు.వాళ్ళు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు.నిండుగా నీళ్లతో ఉన్న ప్రాజెక్టులు అలుగులవారిన ప్రాజెక్ట్ లు, నేడు అడుగంటుకపోయి ఎండుకపోయినయి.నేతలు భయపడే రోజుల్లో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం పట్ల భూటకపు ఎన్కౌంటర్ ల పట్ల నాడు రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గొంతెత్తాడు కేసీఆర్ఇది నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు కు రుచించలేదునాడు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాణ్ణి ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ చంద్రబాబు అడ్డుపడటం కేసీఆర్ గారిలో మరింత కసిని పెంచింది మెల్లగా తెలంగాణ నేతలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను నీళ్ళు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేశారుదీంతో చంద్రబాబు నాయుడు కేసీఆర్ గారిని మంత్రి వర్గం నుండి తప్పించి డిప్యూటీ స్పీకర్ ని చేశాడుఅయినప్పటికీ తెలంగాణ అంశంలో కేసీఆర్ వెనక్కి తగ్గలేదు ఎంతో మంది మేధావులను కలిశారు ఆ సమయంలోనే ప్రో జయశంకర్ సార్ కు దగ్గరయ్యారు.రోజులు నెలలు తరబడి చర్చలు జరిపారు మామూలుగా రాజకీయ నాయకులకు దూరంగా ఉండే ప్రో. జయశంకర్ సార్ కేసీఆర్ గారి పట్టుదలను చూసి ఆయనతో కలిసి ప్రయాణించడానికి సిద్ధపడ్డారు ఇక కేసీఆర్ చంద్రబాబు నాయుడు మీద నేరుగా అసెంబ్లీ లోనే తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాల పైన గళం ఎత్తాడు ఆనాడే చంద్రబాబు నాయుడికి చుక్కలు చూపించాడు ఆత్మగౌరవంతో తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి అనతి కాలంలోనే తెలంగాణ వాదాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో సఫలం అయ్యారుఇది నాడు జరిగిన సంగతి..మీరన్నట్లు మంత్రి పదవి మీద కేసీఆర్ గారికి వ్యామోహమే ఉంటే యుపిఏ హయాంలో క్యాబినేట్ మినిస్టర్ గా ఉన్న కేసీఆర్ తెలంగాణ కోసం రాజీనామా చేసి మళ్ళీ ఉప ఎన్నికలకు పోయేవారే కాదు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆషామాషీ నాయకుడు కాదు దశాబ్దాలుగా ఎవరికి సాధ్యం కాని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడు తెలంగాణ పట్ల పూర్తి నిబద్ధత కలిగిన నాయకుడు కాబట్టే కనీసం మూడు దశాబ్దాల సమయం తీసుకునే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టు మూడేళ్ళ కాలంలోనే పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేశారు రైతులకు కష్టాలను దూరం చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారు. ఒక ఉద్యమం విజయం సాదించాలంటే ఓపిక కావాలి,వ్యూహం కావాలి,నేర్పు కావాలి,సమస్య తీవ్రతను ప్రజలకు అర్థమయ్యేలా వివరించే చతురత కావాలి,ఎత్తుపల్లాలను అదిరోహించే శక్తి కావాలి ఇవన్నీ ఉన్నప్పుడే లక్ష్యాన్ని చేరగలుగుతారు.ఇవన్నీ ఉన్నవాడే కేసీఆర్ ఒక ఉద్యమం ప్రజల్లోకి వెళ్ళిందంటే దాన్ని ఆపేవాడే ఉండడు.ఆ ప్రజల్లోకి తీసుకెళ్లేవాడికోసం తెలంగాణా ఎదురుచూసింది.జయశంకర్ సార్ చెప్పినట్టు కేసీఆర్ మాత్రమే ఈ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించగలడు అని సర్ అన్నడు.ఉద్యమంచల్లారుతుందనుకుంటున్న ప్రతీసారీ రాజీనామాలు,లేదా ఇంకోరూపంలో ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసాడు. గల్లీల అరిస్తే డిల్లీ పీఠంకదిలేలాచేసాడు.యావత్ తెలంగాణాను ఏకంచేసిండు.ప్రాణత్యాగానికి అసెంబ్లీ కి గులాబీ దళపతికుట్రలు ఆయన చానా చూసిండు. ఆయన ఓర్పు, నేర్పుకు సలాం కొట్టాల్సిందే..అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకు కేసీఆర్ అసెంబ్లీ కి వస్తుంటే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో గుబులు పుడుతుంది.కాంగ్రెస్ పాలనలో మళ్ళీ పాత గతే వచ్చింది. తెలంగాణ,రైతులకు, నీళ్లు లేవు, కరెంటు లేదు, పెట్టుబడి సాయం లేదు వాళ్ళు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు.నిండుగా నీళ్లతో ఉన్న ప్రాజెక్టులు అలుగులవారిన ప్రాజెక్ట్ లు, నేడు అడుగంటుకపోయి ఎండుకపోయినయి.నేతలు భయపడే రోజుల్లో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం పట్ల భూటకపు ఎన్కౌంటర్ ల పట్ల నాడు రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గొంతెత్తాడు కేసీఆర్ ఇది నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు కు రుచించలేదునాడు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాణ్ణి ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ చంద్రబాబు అడ్డుపడటం కేసీఆర్ గారిలో మరింత కసిని పెంచింది మెల్లగా తెలంగాణ నేతలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేశారుదీంతో చంద్రబాబు నాయుడు కేసీఆర్ గారిని మంత్రి వర్గం నుండి తప్పించి డిప్యూటీ స్పీకర్ ని చేశాడు అయినప్పటికీ తెలంగాణ అంశంలో కేసీఆర్ వెనక్కి తగ్గలేదు ఎంతో మంది మేధావులను కలిశారు ఆ సమయంలోనే ప్రో జయశంకర్ సార్ కు దగ్గరయ్యారు.రోజులు నెలలు తరబడి చర్చలు జరిపారు మామూలుగా రాజకీయ నాయకులకు దూరంగా ఉండే ప్రో. జయశంకర్ సార్ కేసీఆర్ గారి పట్టుదలను చూసి ఆయనతో కలిసి ప్రయాణించడానికి సిద్ధపడ్డారు..ఇక కేసీఆర్ చంద్రబాబు నాయుడు మీద నేరుగా అసెంబ్లీ లోనే తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాల పైన గళం ఎత్తాడు ఆనాడే చంద్రబాబు నాయుడికి చుక్కలు చూపించాడుఆత్మగౌరవంతో తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి అనతి కాలంలోనే తెలంగాణ వాదాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో సఫలం అయ్యారుఇది నాడు జరిగిన సంగతి మీరన్నట్లు మంత్రి పదవి మీద కేసీఆర్ గారికి వ్యామోహమే ఉంటే యుపిఏ హయాంలో క్యాబినేట్ మినిస్టర్ గా ఉన్న కేసీఆర్ తెలంగాణ కోసం రాజీనామా చేసి మళ్ళీ ఉప ఎన్నికలకు పోయేవారే కాదు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆషామాషీ నాయకుడు కాదు దశాబ్దాలుగా ఎవరికి సాధ్యం కాని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడు.తెలంగాణ పట్ల పూర్తి నిబద్ధత కలిగిన నాయకుడు కాబట్టే కనీసం మూడు దశాబ్దాల సమయం తీసుకునే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టు మూడేళ్ళ కాలంలోనే పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేశారు రైతులకు కష్టాలను దూరం చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారు.ఒక ఉద్యమం విజయం సాదించాలంటే ఓపిక కావాలి,వ్యూహం కావాలి,నేర్పు కావాలి,సమస్య తీవ్రతను ప్రజలకు అర్థమయ్యేలా వివరించే చతురత కావాలి,ఎత్తుపల్లాలను అదిరోహించే శక్తి కావాలి ఇవన్నీ ఉన్నప్పుడే లక్ష్యాన్ని చేరగలుగుతారు.ఇవన్నీ ఉన్నవాడే కేసీఆర్ ఒక ఉద్యమం ప్రజల్లోకి వెళ్ళిందంటే దాన్ని ఆపేవాడే ఉండడు.ఆ ప్రజల్లోకి తీసుకెళ్లేవాడికోసం తెలంగాణా ఎదురుచూసింది.జయశంకర్ సార్ చెప్పినట్టు కేసీఆర్ మాత్రమే ఈ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించగలడు అని సర్ అన్నడు. ఉద్యమం చల్లారుతుందనుకుంటున్న ప్రతీసారీ రాజీనామాలు,లేదా ఇంకోరూపంలో ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసాడు.గల్లీల అరిస్తే డిల్లీ పీఠంకదిలేలాచేసాడు.యావత్ తెలంగాణానుఏకంచేసిండు.ప్రాణత్యాగానికిసైతంసిద్ధపడిండు.డిల్లీలో గడపగడపకు తిరిగి తెలంగాణా తల్లి సంకెళ్ళను తెంపిండు.అలాంటి వ్యక్తి తెలంగాణాను నాశనం చేస్తాడు అనుకోవడం మూర్కత్వం తప్ప ఏమవుతుంది..కొందరు మూర్కశిఖామనుల ముఠా రాష్ట్రంల మోపైంది.ఉద్యమ సమయాన ఎమ్మెల్యే సీటు,మంత్రి పదవిపోతే మేం బ్రతకలేమని ఉద్యమాన్నిఅణచివేయజూసిర్రు.అన్ని తెలిసిన ఓ మేదావి అమెరికా ఇమానం ఎక్కిదిగంగనే ఇగురం తప్పిండు.మన ఇంటి కూర వద్దని పక్కింటి కూరకు ఆశపడ్డడు..బాగు చేస్త జనాన్ని ఉద్దరిస్త అని మూర్కుల ముఠాను వెంటేసుకిని టెంటేసుకుని ఆడొకన్ని ఆడొకన్ని పట్టుకుని తెలంగాణాను ఆగం పట్టిస్తండు ఆ మేదావి..సుదీర్గ లక్ష్యం పద్నాలుగేండ్ల ఉద్యమ ప్రస్థానం కేసీఆర్ ఎక్కడా రాజీపడలే,తన జీవితమంతా తెలంగాణా కోసమే గడిపిండు.తన ప్రతీ కదలిక తెలంగాణా కోసమే జరిపిండు.ఒక బక్కమనిషి పోరాటం యావత్ ప్రపంచాన్నే తెలంగాణా వైపు చూసేలా చేసింది అలాంటి గొప్ప మనిషి తాను పోరాడి సాదించిన తెలంగాణాను ఆగంపట్టిస్తడా అసలు అలా వాదిస్తున్న ఈ మూర్కుల ముఠాకు బుద్దుందా.విమర్శలు ఆయనకు కొత్తకాదు.బహూషా ఈ దేశంలో ఈయనకున్నంత మంది శత్రువులు(రాజకీయంగా)ఎవ్వరికి ఉండకపోవచ్చు.తెల్లారిలేస్తే కేసీఆర్ నే వారి టార్గెట్ .ఐతే ఈ విమర్శ అనేది కొంచెం వివరణాత్మకంగా ఉండాలి కానీ ఈ మూర్కుల ముఠా చేసే విమర్శలు అర్దం పర్దం లేనివి.ఒక ఆరోపణ చేస్తరు దాన్ని నిరూపించరు.అడ్డదిడ్డంగా మాట్లాడుతరు తెలంగాణ సాధించిన వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు కొంత విజ్ఞత అవసరం.ఆ విజ్ఞతను కోల్పోయి వికృత చేష్టలతో మూర్కులుగా మిగిలిపోతున్నరు.ఎవరో చెప్పేది కాదు కేసీఆర్ ఏంటో చరిత్ర చెబుతుంది.ఆయన్ను ఎంత అణగదొక్కాలని చూస్తే అంతకు రెట్టించిన వేగంతో పైకి లెస్తడు..ఇది చరిత్ర చెబుతున్న నిజం..సైతం సిద్ధపడిండు.డిల్లీలో గడపగడపకు తిరిగి తెలంగాణా తల్లి సంకెళ్ళను తెంపిండు.అలాంటి వ్యక్తి తెలంగాణాను నాశనం చేస్తాడు అనుకోవడం మూర్కత్వం తప్ప ఏమవుతుంది..కొందరు మూర్కశిఖామనుల ముఠా రాష్ట్రంల మోపైంది .ఉద్యమ సమయాన ఎమ్మెల్యే సీటు,మంత్రి పదవిపోతే మేం బ్రతకలేమని ఉద్యమాన్నిఅణచివేయజూసిర్రు.అన్ని తెలిసిన ఓ మేదావి అమెరికా ఇమానం ఎక్కిదిగంగనే ఇగురం తప్పిండు మన ఇంటి కూర వద్దని పక్కింటి కూరకు ఆశపడ్డడు..బాగు చేస్త జనాన్ని ఉద్దరిస్త అని మూర్కుల ముఠాను వెంటేసుకిని టెంటేసుకుని ఆడొకన్ని ఆడొకన్ని పట్టుకుని తెలంగాణాను ఆగం పట్టిస్తండు ఆ మేదావి.. సుదీర్గ లక్ష్యం పద్నాలుగేండ్ల ఉద్యమ ప్రస్థానం కేసీఆర్ ఎక్కడా రాజీపడలే,తన జీవితమంతా తెలంగాణా కోసమే గడిపిండు.తన ప్రతీ కదలిక తెలంగాణా కోసమే జరిపిండు.ఒక బక్కమనిషి పోరాటం యావత్ ప్రపంచాన్నే తెలంగాణా వైపు చూసేలా చేసింది అలాంటి గొప్ప మనిషి తాను పోరాడి సాదించిన తెలంగాణాను ఆగంపట్టిస్తడా అసలు అలా వాదిస్తున్న ఈ మూర్కుల ముఠాకు బుద్దుందా..విమర్శలు ఆయనకు కొత్తకాదు.బహూషా ఈ దేశంలో ఈయనకున్నంత మంది శత్రువులు (రాజకీయంగా) ఎవ్వరికి ఉండకపోవచ్చు.తెల్లారిలేస్తే కేసీఆర్ నే వారి టార్గెట్ .ఐతే ఈ విమర్శ అనేది కొంచెం వివరణాత్మకంగా ఉండాలి కానీ ఈ మూర్కుల ముఠా చేసే విమర్శలు అర్దం పర్దం లేనివి.ఒక ఆరోపణ చేస్తరు దాన్ని నిరూపించరు.అడ్డదిడ్డంగా మాట్లాడుతరు తెలంగాణ సాధించిన వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు కొంత విజ్ఞత అవసరం.ఆ విజ్ఞతను కోల్పోయి వికృత చేష్టలతో మూర్కులుగా మిగిలిపోతున్నరు.ఎవరో చెప్పేది కాదు కేసీఆర్ ఏంటో చరిత్ర చెబుతుంది ఆయన్ను ఎంత అణగదొక్కాలని చూస్తే అంతకు రెట్టించిన వేగంతో పైకి లెస్తడు..ఇది చరిత్ర చెబుతున్న నిజం.

# నైపుణ్యాభివృద్ధి తోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు





**తెలంగాణ ఉద్యానవర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి**

**వనపర్తి జిల్లా//మనప్రజా ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థుల కు మధ్యాహ్న భోజనంలో అవసరమైన కూరగాయలు అలాగే పండ్లు సొంతంగా పాఠశాలలో పెంచుకోవడానికి 'ఉద్యాన మోడల్' అభివృద్ధి చేస్తున్నామని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్యాభివృద్ధి తోనే విద్యార్థులు బంగారు భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎక్క గ్రూపు ఫౌండేషన్తో కలిపి వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని మోజెర్లలో గల ఉద్యాన కళాశాల వేదికగా ఏర్పాటు చేసిన కెరీర్ ట్రైనింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో పాటు పర్సనల్ డెవలప్మెంట్ ముఖ్యపాత్ర వహిస్తున్నాయని అన్నారు. ప్రతి కళాశాలలో పోటీ పరీక్షలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులతో కోచింగ్ ఏర్పాటు చేస్తాము అని వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి అన్నారు. వేసవిలో మొక్కల సాంద్రత పెంచండి, నీటి కుంటలు నిర్వహించండిఅనంతరం ఉద్యాన విద్యార్థుల అవగాహన క్షేత్రాలను పరిశీలించి మొక్కల సాంద్రత పెంచితే వేసవిలో తోట పంటలను రక్షించ వచ్చని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక భూములు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో భూసార పరీక్షలు చేపట్టిన తర్వాతే ఉద్యాన తోటలు పెంచుకోవాలన్నారు. ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో మామిడి, నేరేడు, దానిమ్మ, ఫిగ్, సీతా ఫలం వంటి పండ్ల తోటల్లో అంటు మొక్కల ఉత్పత్తి చేసి రైతులకు అంది స్తామని తెలిపారు. తోటల్లో నీటి కుంటలు నిర్వహణతో వేసవిలో పంటలను కాపాడుకోవచ్చని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. ఉద్యాన ఆధారిత పరిశ్రమలు, వ్యాపారాత్మక అవకాశం ఉన్న ఉత్పత్తులపై దృష్టి సారించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థి ఉద్యాన అంకుర పరిశ్రమల ఏర్పాటుకు యూనివర్సిటీ నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థినులకు అదనపు గదుల నిర్మాణం త్వరలోనే చేపడతామని తెలిపారు. అన్ని ఉద్యాన పంటలపై అవగాహన కోసం వివిధ జిల్లాలు, రాష్ట్రాలకు స్టూడెం ట్స్ ఎక్స్పోజర్ విజిట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అందుబాటులోకి భారత వాతావరణ కేంద్రం ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ భారత వాతావరణ కేంద్రం ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ప్రారంభించిన వైస్ ఛాన్సలర్ త్వరలోనే ఖచ్చితమైన వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలతో రైతులకు చీడపీడల నివారణ, సాగులో మెలకువలు విశ్వవిద్యాలయం అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. నూతనంగా ప్రారంభించిన ఆటోమేటిక్ వెదర్ రిజిస్ట్రేషన్తో ఉష్ణోగ్రత,గాలిలో తేమ, వర్షపాతం,గాలి దిశ,సూర్యరశ్మి, సంబంధించిన అంశాలు ఇక స్థానికంగా ఉద్యాన కళాశాల నుంచి రైతులకు జిల్లా వ్యాప్తంగా అందుతాయని తెలిపారు కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్, అసోసియేట్ dean డాక్టర్ పిడిగం సైదయ్య, ఎస్టేట్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి, అడ్వైజర్ వీరాంజనేయులు, డాక్టర్ షహనాజ్, పూర్ణిమ మిశ్రా, శ్రీనివాస్, శంకర్ స్వామి, గౌతమి, విద్యా, నవ్య శ్వేత, భాస్కర్, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# చీర్ల రేవతమ్మ దశదిన కర్మ కు హాజరైన

**వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపీసీ నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**



**వనపర్తి జిల్లా11 మనప్రజా ప్రతినిధి:** బినపర్తి పట్టణం ఆరో వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీర్ల జనార్ధన్ తల్లి రేవతమ్మ దశదినకర్మకు ఏఐపీసీ నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి గారుహాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. చీర్ల జనార్ధన్ కు ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదన్న, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ , జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి,కౌన్సిలర్ పరశురాములు, వనపర్తి మండల్ మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ , కోళ్ల వెంకటేష్,మహిళా నాయకురాలు ధనలక్ష్మి,వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్ , వనపర్తి జిల్లా అధ్యక్షుడు గంగు మాధవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం,పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, విజయబాబు, భాజ శీను,వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ పవర్ జనరేషన్ కార్పోరేషన్



**ప్రజాప్రతినిధి//అక్బర్ పేట్:** ఎస్సిబిఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్లు పక్కగా అమలు చేయాలని చైర్మన్ వెంకటయ్య గారు ఆదేశించారుఈరోజు నాగార్జున సాగర్ డ్యం లో తెలంగాణ పవర్ జనరేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ మరియు జెన్కోలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై చర్చ సమావేశాన్ని నిర్వహిం చిన రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌ.బక్కి వెంకటయ్య .ఈ సందర్భంగా వెంకటయ్య ఉద్యోగుల నుండి ఎం అయిన పిర్యాదులు వస్తే వాటిపైన సమగ్ర విచారణ జరిపించాల న్నారు,రిజర్వేషన్ అమలు కోసం ప్రత్యేక బృందాలు నియమించాలని యాజమాన్యానికి ఆదేశించారు. అనంతరం వెంకటయ్య గారికి విద్యుత్ ఉత్పత్తి జరిగే విదానాన్ని క్షుణ్ణంగా వివరించారుఈ సందర్భంగా లో చైర్మన్ వెంకటయ్య గారినీ మరియు కమిషన్ సభ్యులకు గౌరవంగా శాలువా తో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య తో పాటు కమిషన్ సభ్యురాలు కుస్త్రం నీలాదేవి,సభ్యులు నెనవత్ రాంబాబు నాయక్,జిల్లా శంకర్,మరియు యాజమాన్యం,ఉద్యోగులు ఇతరులు ఉన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



**మన ప్రజాప్రతినిధి// మద్దూరు మార్చి 12 :** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, నారాయణ పేట జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో పథకంలో భాగంగా బాలికా సాధికారతకై మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేం ద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ నర్సింహులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీములు ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడావో పథకం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ, నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య ప్రాధాన్యత వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణమ్మ, కాంగ్రెస్ నాయకులు జంగం బాబు, సీడీపీఓ వెంక టేశ్వరమ్మ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సింహులు , జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ , శిక్షణ కేంద్రం నిర్వాహకులు కంరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**మనప్రజాప్రతినిధి//వరంగల్ న్యూస్:** ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ లోని శంభునిపేట ప్రాంతంలో పాదాచారులు మరియు ప్రయాణికుల నిమిత్తం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది గడిచిన రోజులలో పెరిగిన ఎండ తీవ్రతను బట్టి ప్రయాణించే సమయంలో నీరు దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను గమనించి ఆదరణ చారిట బుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి సాయి కృష్ణదేవ్ జనరల్ సెక్రెటరీ శేఖర్ జాయింట్ సెక్రటరీ కే కవిత మరియు చింతల సతీష్ చలివేంద్రం ను ప్రారంభించడం జరిగింది.

# చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు






**గంజి చంద్రమౌళి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణి.**

**చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు గంజి శివ**

**మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని ఈ రోజు ఎన్ఎస్పి క్యాంపు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు "గంజి చంద్రమౌళి ఫౌండేషన్ ఆధ్వర్యంలో" గంజి శివ పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు క్రమశిక్షణతో ఏకా గ్రతతో సన్నద్ధం కావాలని కోరారు. దాతలు అందిస్తున్న సదుపాయాలను సద్విని యోగం చేసుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా టీపీసీసీ జాయింట్ సెక్రటరీ ఎండి అజీజ్ పాషా ఎం డి ఆర్ స్కూల్ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్రెడ్డి గారు, పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య గారు, మేదరమెట్ల సుబ్బారావు గారు,కర్న్ వెంకటేశ్వర్లు గారు,బొడ్డు గోవిందరావు గారు,ముషం సత్యనారాయణ గారు, కొండ లింగారావు గారు,పుప్పాల రవికుమార్,బెలిగిని హరీష్, యల్లయ్య,దేవరం వెంకటరెడ్డి, సోమేశ్వరరావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నా







**కోదాడ జడ్చర్ల రహదారిపై బైఠాయించిన అఖిలపక్ష నాయకులు**
**టోల్గేట్ యజమాన్యం అడ్డగోలు టోల్ ఫీజు వసూలు**
**దీనికి నిరసనగా ఈరోజు అఖిలపక్ష ఆధ్వర్యంలో ధర్నా**
**ఎట్టకేలకు దిగివచ్చిన చిల్లేపల్లి టోల్గేట్ యజమాన్యం**
**పాత నిబంధనల ప్రకారం నేరేడు చర్ల ప్రజలకు ఉచిత సౌకర్యం**

**అఖిలపక్షం ఆధ్వర్యంలో గతంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు**
**సంతోషం వ్యక్తం చేస్తున్న అఖిలపక్షం మరియు నేరేడుచర్ల ప్రజలు**

**మనప్రజాప్రతినిధి//నేరేడు చర్ల:** జడ్చర్ల రహదారిపై గల చిల్లేపల్లి టోల్గేట్ వారు స్థానికుల నుంచి అక్రమంగా టోల్ రుసుము వసూలు చేస్తున్నారని ఈరోజు చిల్లేపల్లి టోల్గేట్ వద్ద అఖిలపక్ష పార్టీ నాయకులు రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు పలువురు నాయకులు మాట్లాడుతూ టోల్గేట్ పరిధిలోని 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు చెందిన వాహనాల కు టోల్ రుసుము మినాయింపు ఉన్నా కూడా వసూలు చేయడం సరికాదు గతంలో పాత పద్ధతి ప్రకారం టోల్ విధానం అమలు చేయాలని మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, ప్రజాప్రతినిధి టీవీ ఛానల్ లో పలుమార్లు ప్రసరించడం జరిగింది గతంలో పాత పద్ధతి ప్రకారం టోల్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఎట్టకేలకు దిగివచ్చిన టోల్గేట్ యజమాన్యం పాత నిబంధన ప్రకారం నేరేడు చర్ల ప్రజలకు టోల్గేట్ ఫ్రీగా ఉంటుంది ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు, ఆర్ సి కార్డు చూపించాలి ,ఏమైనా ఆధార్ కార్డులో పొరపాట్లు ఉంటే ఎమ్మార్వో తో సైన్ పెట్టుకొని రావాలి అని టోల్గేట్ యజమాన్యంవారు తెలిపారు

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ చేగుంట మార్చ్ 12:**మెదక్ జిల్లా చేగుంట మండలం రెడ్డి పల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నవత్ సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఉదయం తరగతులు బోధిస్తూ పాఠశాల నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని,డిఈఓ గా సాయాప్,ఎంఈఓ గా రిషిక, హెచ్ ఎం గా మధుప్రియ, ఉపాధ్యాయులుగా రక్షిత, షర్మిల, సహస్ర, నందిత, కీర్తన, సంజయ్, వర్షిత్, రామ్ చరణ్, లక్ష్మణ్, కార్తీక్ ,లు బాధ్యతలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుమతి, రజనీదాస్, చర్ల రామకృష్ణ, సుమలత,పాల్గొన్నారు.

## గ్రూప్స్ ఫలితాల్లో సత్తా చాటిన ఉపాధ్యాయుడు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చి13:**టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్స్ ఫలితాల్లో చేగుంట మండలం బోనాల గ్రామానికి చెందిన అల్లి విజయ సేన రెడ్డి రాష్ట్ర స్థాయిలో 259 ర్యాంకుతో సత్తా చాటారు.ప్రస్తుతం చేగుంట మండల కేంద్రంలోని మక్కారాజపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అతను గ్రూప్స్ కు ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు, కుటుంబీకులు అభినందనలు తెలిపారు. తాను మాట్లాడుతూ నిరంతరం, శ్రమ, కృషి, కుటుంబ ప్రోత్సాహంతోనే విజయం సాధించగలిగానని అన్నారు, గ్రూప్ 2 ఉపాధ్యాయుడి ఎంపిక పట్ల పిఆర్టియు మండల అధ్యక్షుడు గజగట్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, రాజశేఖర్ పలువురు అభినందనలు తెలిపారు.

## సిద్దిపేట జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కోడెల రాజు నియామకం





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో సిద్దిపేట జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన కోడెల రాజు కు నియామక పత్రాన్ని అందించారు రెండు తెలుగు రాష్ట్రాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్యామల. అనంతరం రాజు మాట్లాడుతూ నా పైన నమ్మకంతో నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ గుప్త కు, పార్టీ అధినాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## చిట్టి దేవేందర్ రెడ్డికి పితృ వియోగం



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తండ్రి చిట్టి రామ్ రెడ్డి బుధవారం రోజు కన్నుమూశారు. అనారోగ్యం పాలైన రాంరెడ్డి నీ గత నాలుగు రోజుల క్రింద హైదరాబాదులోని ఓ ప్రైవేటు దావఖానలో చేర్పించగా చికిత్స పొందు తూ బుధవారం నాడు తుది శ్వాస విడిచాడు. మరణ వార్తను తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి తో పాటు పలు జిలా ల డిసీసీబీ చైర్మన్లు, పలు మండల, గ్రామాల నాయకులు రామ్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి దేవేందర్ రెడ్డిని ఓదార్చారు అనంతరం బంధువులు, గ్రామానికి చెందిన ప్రజలు వందలాదిగా తరలిరాగా సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు ముగించారు కుటుంబికులు.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న వాహీద్



**మన ప్రజా ప్రతినిధి// మద్దూరు మార్చి 12 :**నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ పరిధిలోని రేణువట్ల గ్రామానికి చెందిన వహీద్ గతంలో నారాయణపేట కళాశాలలో కాంట్రాక్ట్ బేసిగ్గా విధులు నిర్వహించారు. బుధవారం రోజు ప్రభుత్వం కళాశాల లెక్చరర్ గా రసాయన శాస్త్రంలో రవీంద్ర భారతి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహబూబ్నగర్ ఎన్మన్ గండ్ల లెక్చరర్ గా నియామక పత్రం తీసుకోవడం జరిగిందని కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు



### మధ్యతరగతి మహిళలకు చేయూతనందిస్తున్న రాస్ సంస్థ.....



**మనప్రజాప్రతినిధి:**రాష్ట్రీయ సేవా సమితి( రాస్) మహిళాభారతి పాపా నాయుడు పేట శాఖ మరియు మహిళా పొదుపు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం వారోత్సవా లను నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా శ్రీమతి మమత జాయింట్ సెక్రెటరీ రాస్ వారు మాట్లాడుతూ మహిళ విద్య, ఆర్థిక రాజకీయ, సామాజికంగానూ అభివృద్ధి జరుగుతున్నదని ఇది మహిళా చైతన్యానికి నిదర్శనమని వివరించారు. రాస్ సంస్థ మహిళల అభ్యున్నతికి వ్యక్తిత్వ వికాసానికి శిక్షణలు, చేతివృత్తుల శిక్షణలు, సంఘాల ద్వారా ఆర్థిక క్రమశిక్షణ వంటి అనేక కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతుందని అవసరమైన వారు వినియోగించుకోగలరని మహిళలకు రాస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేసినారు.శ్రీ ఆంజనేయులు మేనేజర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాపా నాయుడుపేట శాఖ,వారు మాట్లాడుతూ రాస్ సంస్థ ఎన్నో సమాజాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు అభినందించడం జరిగింది. సంఘాలకు బ్యాంకు ద్వారా ఎలాంటి అసౌకర్యం లేకుండా సేవలను అందించుటకు సిద్ధంగా ఉంటామని ఇదే విధమైన చైతన్య మహిళలు కలిగి ఉండాలని తెలియజేశారు.శ్రీమతి గిరిజ ఏ ఎస్ ఐ దిశ పోలీస్ స్టేషన్ తిరుపతి వారు మాట్లాడుతూ మహిళలు వారి పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని రోజువారి స్కూలు, కాలేజీ, వ్యక్తిగత ఇతర సమస్యలను షేర్ చేసుకోవా లంటూ వారితో ఫ్రెండ్లీగా ఉండేలా చూసుకోవాలని వివరిం చారు. మహిళలకు కాలేజీల్లో నైనా బయట, ఇంటి వద్ద, పని చేసే ప్రదేశం లోనైనా ఇబ్బంది ఉంటే దిశ తెలియజేస్తే మేము తగిన భద్రత కల్పిస్తామని వివరించినారు. దిశకు తెలియజేయవల సిన నంబర్లు 100,112 దిశా యాప్ సమాచారాన్ని తెలియజేయ గలరు.మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలు అయినా భరతనాట్యం, జాన పదాలు పాటలను శ్రవణం నైనానందం ప్రదర్శిం చడం జరిగింది. ఈ సందర్భంగా అతిధుల చేతుల మీదుగా వృద్ధులకు చేతి కర్రలు, వాకర్ ట్రైపాడ్లు దుప్పట్లు ట్రైసైకిళ్లు బియ్యము కందిపప్పు వంటనూనె వంటి వస్తువులను ఉచితంగా పేదలకు వికలాంగులకు అందించడం జరిగింది. బ్యూటిషన్ పై శిక్షణ పొందిన వారికి 20 మందికి జన శిక్షణ సంస్థాన్(ద్వారా సర్టి ఫికెట్లు అందజేయడం అయింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ రాజశేఖర్ నాయుడు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ , శ్రీ వేణుగోపాల్ చౌదరి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, రాస్., శ్రీ అన్నాదొరై డైరెక్టర్ మత్తుమందు బానిసలు పునరావాస కేంద్రం. తపోవాని ఎం ఐ ఎస్ సేనేజర్ , శ్రీమతి కవిత కౌన్సిలర్ కుటుంబ సలహా కేంద్రం రాస్ . రాస్ మహిళాభారతి సిబ్బంది శ్రీ బాలాజీ రెడ్డి ప్రాజెక్ట్ అధికారి క వెంకట్ కుమార్ ఫీల్డ్ అధికారి, సీ.ముని పార్థసారథి జయప్రకాష అప్పుల విభాగాధిపతి అని మేటర్ లు కౌన్సిలర్లు మరియు ఇతర సిబ్బంది మరియు పొదుపు సంఘాల సభ్యులు 342 మంది పాల్గొనడం జరిగింది.

# తాళాలు తెరవని తహశీల్దార్ కార్యాలయం ,అక్రమ గ్రావెల్ మాఫీయాను సైతం అరికట్టలేని అధికారులు

### ప్రజల అందుబాటులో లేని వరదయ్యపాలెం తహసీల్దారు







**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**వరదయ్యపాలెం మండల తహసీల్దారు కార్యాలయం చుట్టూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం రోజుల తరబడి తిరుగుతున్నారు. అయితే అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతు తహసీల్దారు కూడా అందుబాటులో ఉండటం లేదని ప్రజలు వాపోతున్నారు. నిత్యం ప్రజలకు అవసరమున్న సర్టిఫికెట్ల కోసం రోజుల తరబడి తిరుగుతున్నారు. పొలం మ్యుటేషన్లు, ఇంటి పొజిసన్, గృహ నిర్మాణానికి అవసరమైన సర్టిఫికెట్లు మంజూరు కావాలంటే రోజుల తరబడి తిరగాల్సిందేనని ప్రజలు అంట ఉన్నారు.అంతే కాకుండా తహసీల్దారు హైకోర్టు సమస్యలతో, జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ బీజీగా ఉంటున్న నేపథ్యంలో మరొక చోట సత్యవేడు ఇన్చార్జిగా బాధ్యతలు అప్ప గించారు దీనితో ఫోన్చేస్తే సత్యవేడులో ఉన్నానని సూళ్ళూరుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్నానుచెబుతున్నారే తప్ప తమ సమస్యలను పరిష్కరించడంలేదని ప్రజలు బహిరంగంగా చర్చించుకోవడం అధికారులు,తహసీల్దారు మధ్య సమన్వయ లోపం మరో సమస్యగా మారింది. ఒకిరికిఒకరు సహకరించే పరిస్థితి లేకపోయింది.అన్ని సక్రమంగా ఉన్నా కూడా తహసీల్దా రు అందుబాటులో లేని కారణంగా ఏం చేయలేకపోతా ఉన్నామ ని కిందిస్థాయి అధికారులు అంటున్నారు. ఇక గత ప్రభుత్వం వైసీపీ నాయకులకు మాత్రమే ఇప్పుడు కూడా పనులు జరుగుతు న్నాయని మిగిలినవారికి జరగడంలేదని పలువురు అంటున్నారు. మండలంలోనే కంబాకం పంచాయతి దరఖాస్తుకు చెందిన 80 సంవత్సరాల వృద్ధురాలు పనినిమిత్తం రోజుల తరబడి తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతోంది. అంతేగాక వరదయ్య పాలెం మండలం టీడీపీ మండలాధ్యక్షుడు యుగందర్ రెడ్డి కూడా గతంలో తహసీల్దారు కార్యాలయంలో ప్రజలకు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి తప్ప పరిష్కారం కావడంలే దని ఎపుడు కోర్టుల చుట్టు తిరుగుతున్న తహసీల్దారు స్థానంలో మరొక ప్రత్యేక అధికారిని నియమించి అయినా సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ను కోరడంతో డిప్యూటీ తహసీల్దారును నియమిస్తామని తెలిపారని ఇప్పటి వరకు నియమించలేదనేది తెలిసిన విషయమే ఇక మండలంలో ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఆర్జీలకు ఎన్నింటికి పరిష్కారం చూపారో తెలియని పరిస్థితి నెలకొంది. కార్యాలయంలో అర్జీలు, ఆర్టీఐ అర్జీల సమాచారం కూడా ప్రజలకు ఇవ్వకపోవడం వంటి సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని వాపోతున్న ప్రజలు. టీడీపీ నాయకుల సైతం పూర్తిగా నిరాశ నిస్పృహలతో పనులు జరగక కార్యలయం దగ్గర నుండి వెనుదురుగుతున్న పరిస్థితి గత ప్రభుత్వంలో వారికి మాత్రమే కార్యలయంలో పనులు జరుగుతాయనేది ఎప్పటి నుంచో వినిపిస్తున్న ప్రజావాణి గ్రావెల్ అక్రమార్కులు నిరంతరం రాష్ట్రాన్ని దాటించాలనే ధ్యేయంతో ముందుకు సాగుతూ ఎవరు పర్మిషన్ తీసుకుని తొలుతున్నారో తెలియడం లేదు అంతేగాక ఎవరైనా అడ్డొస్తే మా బాస్ ఉన్నాడు, మినిస్టర్ ఉన్నాడు అని తమిళనాడు వాసులకు మట్టి అమ్మేయా లనే సంకల్పంతో గత ప్రభుత్వంలో కొల్ల గొట్టిన గ్రావెల్ మాఫీయా వైఎస్ఆర్సీపీ నాయకుల కనుసన్నల్లో జరుగుతున్న తతంగాన్ని అరికట్టక పోగా మాకు ఎంత ఇస్తారు అని కాసులకు అమ్ముడు పోతున్న అధికారులను నిలదేస్తున్న బత్తల వల్లం ప్రజల సైతం ఇకనైనా మండలం వైపు జిల్లా ఉన్నతాధికారులు ఒక కన్ను పెట్టాలని మనవి చేసుకుంటున్న మండల ప్రజానీకం.

# అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ!

### లబ్ధిదారులతో ముచ్చటించిన కనకదుర్గ!






**వేంసూరు, మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చి12:**ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని బీరాపల్లి సెక్టార్ లో పలు అంగన్వాడీ కేంద్రాలను బుదవారం సత్తుపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కనకదుర్గ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వివరాలలోకి వెళితే కొండిగట్ల 1,2, జయలక్ష్మిపురం కల్లూరిగూడెం గ్రామాలలో గల కేంద్రాలను తనిఖీ చేశారు.అంగన్వాడీ కేంద్రాలు లోని స్టాక్, రికార్డ్స్,చూసి ప్రీ స్కూల్ కార్యక్రమాలు,సిలబస్ బుక్స్ ప్రకారం బోధించాలని టీచర్స్‌కు సూచించారు. టీచర్లతో పాఠాలు చెప్పించి లోపాలను సరిదిద్దారు.అంగన్వాడీ కేంద్రాలలోని స్టాక్ నాణ్యత చూసి,అంగన్వాడీ కేంద్రాలలోనే అంగన్వాడీ లబ్ధిదారులు భోజనం చేయాలని,బాక్స్ లో గానీ టి.హెచ్.ఆర్ రూపంలో భోజనం పంపించకూడదని లబ్ధిదారులకు,టీచర్స్ కు కనకదుర్గ సూచించారు.టీచర్స్‌తో కలసి గర్భిణీ, బాలింత ,ప్రీస్కూల్ పిల్లల కుటుంబాలను సందర్శించి అంగన్వాడీ కేంద్రాలలో జరిగే కార్య క్రమాలు గురించికుటుంబ సభ్యులతో ముచ్చటించారు. తల్లులతో సమావేశం ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్యం,పిల్లల పోషణ స్థాయి గురించి మెలకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో:- ఆయా కేంద్రాల టీచర్స్,ఆయాలు పాల్గొన్నారు.

# ఐద్వా ఆవిర్భావ దినోత్సవం!

### జెండా ఆవిష్కరణ చేసిన పాకలపాటి!




**సత్తుపల్లి,మార్చి,12,మనప్రజాప్రతినిధిన్యూస్:-**అఖిల భారత ప్రజాతం త్ర మహిళాసంఘం (ఐద్వా) సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణ కమిటీ అధ్యక్షురాలు పాకలపాటి ఝాన్సీ ఐద్వా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ 1981 లో ఐద్వా ఆవిర్భవించిందని, నాటికి దేశంలో మహిళలు హత్యలకు, అత్యాచారాలకు, హింసకు,శ్రమదోపిడికి గురవుతున్నారని వారిని మేల్కొల్పడం కోసం ఐద్వా ఆవిర్భావం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు అలుపెరగకుండా దేశవ్యాప్తంగా మహిళలపై ఎక్కడ అన్యాయాలు జరిగినా స్పందిస్తూ మహిళలకు సామాజిక స్పృహ అందిస్తూ ఐద్వా పోరాటాలు నిర్వహిస్తుంద న్నారు.ఐద్వా పోరాట ఫలితంగా ప్రభుత్వాలలో కొన్ని రాయితీలు రావటం జరిగిందని,హింసకు వ్యతిరేకంగా కొన్ని చట్టాలు సాధించడం జరిగిందన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలను వంటింటికే పరిమితం చేసే గత, ప్రస్తుత, పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తుందని చట్టసభలలో మహిళల కు 33% రిజర్వేషన్ అమలు చేసినప్పుడే మహిళా సాధికారిక సాధ్యమవుతుందని పాకలపాటి అన్నారు.నేటి కేంద్ర బిజెపి పాలకులకు మహిళలను మను ధర్మశాస్త్రం ఆధారంగా వంట ఇంటికి ,కుటుంబానికి సేవ చేయడానికి ఉండాలని, మహిళలు స్వేచ్ఛగా తిరగరాదని ఆంక్షలు పెట్టి మూఢవిశ్వాసాలు, సనాతన సాంప్రదాయాలు ఆచారాలు, పెంచి వాటి మాటున మహిళల శ్రమదోపిడీకి మోడీ సర్కారు పని చేస్తుందని విమర్శించారు. నేటికీ 46% మహిళలు రక్తహీనతతో బాధపడుతుంటే వారికి ఆహార పదార్థాలు అందించడంలో గాని వైద్యం అందించడంలో గాని ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు.కేంద్ర బడ్జెట్లో ఏటేటా ఆహార భద్రతకు బడ్జెట్ తగ్గించి మహిళలకు అన్యాయం చేస్తున్నారని ఆమె అన్నారు. మహిళా సాధికారతకు చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయడం ఒక్కటే మార్గం అన్నారు. మహిళల హింసకు కారణమైన మద్యం అమ్మకాలను, పబ్బులను, సెక్స్ సాహిత్యాన్ని,పాలకులు ఆదాయవనరులుగా చూస్తున్నారని వాటి ని వెంటనే నివారించాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని కేరళ తరహాలో రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులకు అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఉపాధి హామీ డిమాండ్ కనుగుణంగా కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించాలని గ్రామీణ ప్రాంతాల్లో 200 రోజులు పని కల్పించాలని రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంఆరు గ్యారంటీలను అమలు చేస్తాము అని అధికారంలోకి వచ్చి అమలు చేయకుండా తప్పించుకోవడం సరికాదన్నారు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి మహిళా ప్రయాణికుల రేషియో ప్రకారం బస్సులు పెంచకపోవడం వల్ల మహిళలు చివాట్ల గురవుతు న్నారని ఆమె ఆవేదన వెలిబుచ్చారు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని శివారు అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో:-చావా కవిత, సత్యవతి,బసమ్మ, రేణుక, కల్పన, రాధిక,శ్రావణి, లక్ష్మి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూపు1,గ్రూపు2,గ్రూపు3 లతో పాటు అన్ని రకాల ఉద్యోగా పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలి**



**మనప్రజాప్రతినిధి//తుంగతుర్తి:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలిబోడ సునీల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుదఉమ్మడి నల్గొండ జిల్లా కో–ఆర్డినేటర్ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయద్దని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా కో–ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ ప్రారంభించారు.అనంతరం ఈ దీక్షలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్ట్రాలు చేసుకునే అవకాశం ఉందని చెంపిన వెంటనే నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడు...డా.జస్టిస్ షమిమ్ అక్తర్ కమిషన్‌లో లోపాలను సవరణ చేసి ఈ తెలంగాణ రాష్టంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపై ఉన్న మాదిగలకు రావాల్సింది 11./. శాంతం కానీ 9./.నిర్ణయంచి మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులాన్నికి దొచిపెడుతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయక ముందే గ్రూపు1, గ్రూపు2, గ్రూపు3లతో పాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ప్రభుత్వం వాటిని వెంటనే వాయిదా వేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తాం ఈ కార్య క్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ ఎమ్మార్పిఎస్ మండల నాయకులు బట్ట శ్రీను,బట్ట సైదులు, బాకీ వెంకన్న, మాగి నాగయ్య,బొడ్డు నాగరాజు, దుపెల్లి అశోక్, వేముల శ్రీకాంత్, తోటకూరి సతీష్, బట్ట తిరుమలేష్, బట్ట రఘు,తాటిపాముల జనర్దన్, జింక మధు, గద్దల నగేష్, బట్ట కిరణ్, బట్ట గణేష్, బట్ట అనిల్, బట్ట నరసింహ, ఈదుల నాగేష్, ఉడుగు నరేష్, మాగి వెంకటేష్, పెండెల ప్రశాంత్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలంలో షెడ్లు నిర్మిస్తాం...

**మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి:**తేదీ 12 3 2025 బుధవారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రతి సీజన్లో అత్యధిక ధాన్యం ప్రతిరోజు వస్తుందని గతంలో మార్కెట్ యార్డులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి స్థలం కేటాయించారని, ఆ కేటాయింపులను రద్దుచేసి శాసనసభ్యులు మందుల సామేలు సహకారంతో ఆ స్థలంలో రైతులకు ఉపయోగపడే విధంగా షెడ్లు, భవనాలు నిర్మిస్తామని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ గారు అన్నారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని అన్ని షెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ సీజన్లో ప్రతిరోజు మార్కెట్ యార్డ్ కు 30 వేల నుండి 50వేల బస్తాల ధాన్యం రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.మార్కెట్ యార్డులో




ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మిస్తే ఇటు రైతులు, అటు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడతారని తెలిపారు. అవసరమనుకుంటే ఇంటిగ్రేటెడ్ మార్కెటును వేరే స్థలంలో నిర్మించడానికి జిల్లా అధికా రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మార్కెట్ యాడ్లో రైతులకు అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. మార్కెట్కు వచ్చిన ప్రతి ధాన్యం గింజకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూస్తామని తెలిపారు. మార్కెట్ యార్డ్‌లోకి కోతులు మేకలు రాకుండా చుట్టూ సోలార్ పెన్సింగ్ నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రాపాక సోమేష్,గాదరబోయిన ఉప్పలయ్య,మార్కెట్ కార్యదర్శి అనిల్, అబ్బాస్, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజలకోసం ప్రతిస్పందించే మనుసున్న మహారాజ్

## తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్

**పెళ్లి రోజు సందర్భంగా స్పెషల్ స్టోరీ**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చి, 12.:** .ప్రజల కోసం ప్రతిస్పందించే, పరితపించే మనుసున్న ప్రజా ప్రతినిధి తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు పెళ్లి రోజు సందర్భంగా శతమానం భవతి అని దీవెనలు ప్రముఖులు దీవెనలు అందించి ఆశీర్వదించారు. వివరాల్లోకి వెళ్లితేమెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన వ్యవసాయ ముద్దుబిడ్డ బుడ్డ రామయ్య బుడ్డ బాలవ్వ మనుమడు, బుడ్డ బాలయ్య పోచవ్వ దంపతుల కొడుకు బుడ్డ భాగ్యరాజ్ చందాయిపేట గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండి తనకు ఉన్న అనుభవంతో గ్రామంలో మంచిచెడులు తెలుసుకున్న భాగ్యరాజ్, సర్పంచ్ ఎన్నికల్లో ఆయన భార్య బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ 2019 వ సంవత్సరంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ గా పోటీ చేయించి గ్రామ ప్రజలు గ్రామ ప్రజల ఆశీర్వాదంతో 951మెజార్టీతో ఘన విజయం సాధించారు అప్పటినుంచి ప్రజాసేవలో ముందుండి గ్రామమలో నెలకొన్న సమస్యలపై అను నిత్యం అధికారులతో అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడిపించే బాధ్యత తనపై వేసుకున్నారు.నిరుపేదలకు అండగా నిలిచి అభాగ్యులకు ఆదుకున్న అపర చాణక్యుడు. గ్రామంలో నిరుపేదలుగా ఉన్న వారికి నేనున్నానంటూ ఏ ఆపద వచ్చిన ఇంటికి పెద్ద కొడుకు లాగా మనసున్న మారాజు లాగా ఆదుకునే మనస్తత్వం కలిగిన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ అని చెప్పుకోవచ్చు. నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల పెండ్లి లు అయితే ఆడపడుచుల కుటుంబానికి పుస్తె మట్టెలు తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు. అంతే గాకుండా మరణించిన వారికీ



ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచి ఆదుకున్న మాస్. గ్రామంలో నిరుపేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి దశదిన కర్మకు 50 కేజీల బియ్యం తో పాటు రెండు వేల రూపాయల ఆర్థిక సాయం, ఇలా ఎందరికో అందజేసిన ఘనత భాగ్యరాజ్ దంపతులకు దక్కింది. ఎవరైనా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి కూడా తనకు తోచినంత సహాయం అందించేవారు. మెదక్ జిల్లా ఉత్తమ సర్పంచిగా అవార్డు అందుకొని ఉత్తమ సేవకునిగా నిలిచిన దాన గుణం కలిగిన దాన కర్ణుడు మన స్వర్ణలత భాగ్య రాజు. గ్రామ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తించిన అధికారులు ప్రజలకు సేవ చేసిన బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మెదక్ జిల్లాలోని ఉత్తమ సర్పంచిగా ప్రజల ఆశీర్వాదాలతో ఉత్తమ అవార్డు అందుకున్నారు.ప్రజల ఆశీర్వాదాలతోనే అభివృద్ధి పనులు చేశాడూ తన పై నమ్మకంతో సర్పంచిగా గెలిపించిన చందాయిపేట గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ 13/3/2025 రోజున 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వివాహ వార్షికోత్సవ సందర్భంగా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ ప్రజలకు అధికారులకుధన్యవాదములు తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో ఇటువంటి పెళ్లి రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని, నేను చేసిన సేవలను గ్రామ ప్రజలు గుర్తించి ఆశీర్వదించాలని , ఇకముందు జరగబోయే పనుల్లో ఉన్నత పదవులు సాధించాలని, అలాగే నాపై గ్రామ ప్రజల ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు గ్రామ ప్రజలు, మహిళలు, అక్క చెల్లెలు, అన్నదమ్ములు, యువకులు, యువజన సంఘాల నాయకులు, అధికారులు, అనాధికారులు, రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని, ఇటువంటి పెళ్లి రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని అక్షాసిస్తూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలే కాకుండా చెగుంట మండలం లోని పలు గ్రామాల్లో తోచిన ఆర్థిక సహాయం, బియ్యం, కిరాణ సామాను అందజేసి అండగా నిలిచిన స్వర్ణలత భాగ్యరాజు చేసిన సేవలకు అపూర్వ స్పందన లభించి యువ దంపతులను అభినందించి ఆశీర్వదించారు.

# జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 12:**స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్ అధ్యక్షతన ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో గని మేనేజర్ రాజేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కు సత్తుపల్లి గనులు తలమానికమని తెలియజేశారు. సింగరేణి సంస్థ వార్షిక లక్ష్యంలో జే.వి.యర్ ఓసి ఉత్పత్తి లక్ష్యం 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ యాజమాన్యానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కారానికి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా జే.వి.ఆర్ ఓసీలో ప్రతి డిపార్ట్మెంట్లో ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ ఏర్పాటు చేయాలని కోరారు. జే.వి.ఆర్ ఓసి లో సూపర్వైజర్ స్టాఫ్ ( ఓవర్ మెన్ ) నూతన రూమ్ ఏర్పాటు చేపించాలని , జె.వి.ఆర్ ఓసి లో ప్రస్తుతం ఉన్న మిషనరీ డంపర్లు , శవల్స్ , మోటర్ గ్రేడర్ , క్రేన్స్ , వాటర్ టాంకర్స్ అత్యధిక గంటలు నడిచాయని , కొన్ని మిషనరీలు సర్వేడ్ ఆఫ్ దగ్గరలో ఉన్నాయని తెలియజేశారు. అత్యధిక ఉత్పత్తి తీస్తున్నటువంటి జే.వి.ఆర్ఓసి లో నూతనంగా డంపర్లు , శవల్స్ , డోజర్స్ , అధిక కెపాసిటీ వాటర్ టాంకర్లు ఇతర హెచ్.ఇ.ఎం.ఎం మిషనరీ కొనుగోలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు.సి.హెచ్.పిలో క్రషర్స్ క్యాబిన్స్ మరమ్మత్తులు చేయించాలని కోరారు. సత్తుపల్లి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఉద్యోగులకు కన్వీనెంట్స్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరారు.వర్క్ షాప్‌లో మెకానికల్ ఫోర్ మెన్ నియమించాలని,టెక్నీషియన్స్ , హెల్పర్స్,ఈపి గ్రీజర్స్, ఈపీ హెల్పర్స్ ,యాక్టింగ్ ఉద్యోగులకు ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని కోరారు.జె.వి.ఆర్ ఓసి నుండి అత్యధిక ఉత్పత్తి సాధిస్తున్నటు వంటి ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ ఇప్పించాలని కోరారు. ప్రధాన రహదారి వద్ద జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆర్చ్ ఏర్పాటుకు కృషి చేయాలని యాజమాన్యాన్ని కోరారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గని మేనేజర్ రాజేశ్వరరావు స్పందిస్తూ తమపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె.వి.ఆర్ ఓసి అధికారులు,ఐ.ఎన్.టి.యు.సి నాయకులు,కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.



# నూతన మున్సిపల్ కమిషనర్నని సన్మానించిన వివిధ పార్టీల నాయకులు





**మన ప్రజా ప్రతినిధి// మద్దూర్ మార్చి 12:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా శ్రీకాంత్ బుధవారం రోజు పదవి బాధ్యతలు స్వీకరించారు .వివిధ పార్టీ నాయకులు శాలువాతో సన్మానం చేశారు. అనంతరం కోస్గి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దిబీములు మాట్లాడుతూ అభివృద్ధి కోసం నూతనంగా వచ్చిన కమిషనర్ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కమిషనర్ని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భవాని శంకర్, వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు జంగం బాబు, అశోక్ గౌడ్, పురుషోత్తం,శేఖర్, ఉస్మాన్, చెన్నారెడ్డి, సురేందర్, బిజెపి నాయకులు సాయిలు, రఘు చారి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆవిర్భావ దినోత్సవం



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 12:**సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ది. 12-03-2025 బుధవారం ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐద్వా సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎలగం పార్వతి మండల అధ్యక్షతన జరిగిన సభలో జాజిరి జ్యోతి మాట్లాడుతూ 1981లో ఐద్వా ఆవిర్భవించింది అన్నారు, అత్యాచారాలకు, హింసకు, శ్రమ దోపిడీకి గురవుతుంటే వారిని మేల్కొల్పడం కోసం 5వ ఆవిర్భావం జరిగిందన్నారు.నాటి నుండి నేటి వరకు అలుపెరగకుండా దేశవ్యాప్తంగా మహిళలపై ఎక్కడ అన్యాయాలు జరిగినా స్పందిస్తూ పోరాటాలు నిర్వహిస్తుందని ఆమె అన్నారు. ఐక్య పోరాటాల ఫలితంగా ప్రభుత్వాల్లో కొన్ని చట్టాలు, రాయితీలు రావడం జరిగిందన్నారు, హింసకు వ్యతిరేకంగా కొన్ని చట్టాలు సాధించడం జరిగిందన్నారు, ఇవి ఐద్వా ఐక్య పోరాటాల ద్వారానే సాధించిన విజయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కమిటీ సభ్యులు రేసు లక్ష్మి, వాసం నిర్మల, ఎలగం వెంకటలక్ష్మి, సుధారాణి, సమ్మక్క, చెన్నమ్మ, జయమ్మ, మంగ, రమాదేవి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి:**తేదీ 12 3 2025 బుధవారం తిరుమలగిరి మండలం మామిడాల గ్రామంలోని ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించడం జరిగినది మండలం లో మొత్తం పూర్తిగా ఎండిపోయిన పొలాలు 71 ఎకరాలుగా ఉన్నాయి ఇంకా 250 ఎకరాలు నీరు అందక ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయి, భూగర్భ జలాలు పడిపోవటంతో బోర్లుకి నీరు అందక వరి పొలాలకి నీరు అందించే స్థితిలో రైతులు లేరు పరిస్థితి ఇట్లా ఉంటే నీరు అందక వరి ఎండిపోవటం అనేది చాలా ఎక్కువగా ఉంటుంది అన్నారు వ్యవసాయ అధికారి సిహెచ్ నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:**స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. కొండపాక మండలం సేలంపు గ్రామానికి చెందిన చిలుముల రమేష్ ఆరోగ్యం బాగా లేక మృతి చెందగా మిత్రుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని 2004/05 ఎస్ ఎస్సి బ్యాచ్ మిత్రులు తన వంతు సహాయంగా అతని భార్య పిల్లలకు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ అతని భార్య పిల్లలకు అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. రమేష్ స్నేహితులను సేలంపు గ్రామస్తులు అభినందించారు.